31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 6 నవంబర్ 2025 పేజీలు : 8

### భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు



**జగిత్యాల నవంబర్ 5 :** గురునానక్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని తహసిల్ చేరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు. గురునానక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు భారత్ సురక్ష సమితి నాయకులు ఈ సందర్భంగా సిసిఎస్ రాజు చిట్ల గంగాధర్ అక్కినపల్లి కాశీనాథం మాట్లాడుతూ గురు నానక్ సిక్కుల మొదటి గురువు సిక్కు మత స్థాపకుడు గొప్ప మానవతావాదని గురు నాన కు బోధనలు లక్షలాదిమందికి స్ఫూర్తిని ఇస్తూనే ఉంటాయని అన్నారు.ప్రపంచ మానవాళిని మంచితనం సేవ మరియు శాంతి వైపు నడిపిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు గురునానక్ సామాజిక అసమానతలను కుల వ్యవస్థను వ్యతిరేకించరని -2లో







## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలోని వెలసిన పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న బ్రహ్మ పుష్కరిణి (కోనేరు)లో బుధ వారం రాత్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన పంచ సహస్రాధిక (ఆరు వేలకుపైగా) దీపాలంకరణ మరియు ఆరాధనకు అపూర్వ స్పందన లభించింది. కార్తీక పౌర్ణమి నాడు గతంలో అప్పటి దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ కశౌజ్జల శివరామ శర్మ కాల్పనిక అపురూప ప్రదర్శనను, శర్మ రూపశిల్పిగా, శ్రమించి ఏర్పాటు చేసిన మూడు వేల దీపాలంకరణకు కొనసాగింపుగా, ఈ ఏడూ ఆరు వేల పైచిలుకు దీపాలంకరణ గావించగా, దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు, సూప రింటెండెంట్ కిరణ్, బొజ్జా రమేశ శర్మల అకుంఠిత కార్యదీక్షా ఫలితంగా, అపురూపంగా ఆరు వేల దీపాలకు పైగా కోనేటిలో అలంకరించారు. పుష్కరిణి మెట్లపై ఏర్పాటు గావించిన దీప కాంతులతో నెలరాజు జన్మదిన సందర్భంగా, భూమికి ఆరోజునే అత్యంత సమీపంగా చంద్రుడు ఏతెంచిన నేపథ్యంలో, పౌర్ణమి చంద్రుని ఆహ్వానించిన శాస్త్రీయ, చారిత్రిక ఘట్టానికి, పౌరాణిక ఇతివృత్తాన్ని జోడించి, ఆ నేపథ్యంలోనే, తిరిగి అంతకంటే ఘనంగా ఈఏడు శు క్రవారం రాత్రి సాంప్రదాయాన్ని -2లో

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 5 :** సీఎం సహాయనిధి నిరు పేదలకు వరమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవల అందిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల నియోజవర్గానికి చెందిన నలుగురు లబ్దిదారులకు రూ.10 లక్షల 25 వేల ఎల్వోసి ప్రొసీడింగ్లు మంజూరు కాగా బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామానికి చెందిన పల్లపు సాత్విక్ హార్మోన్ డెఫిషియన్సీతో బాధపడుతూ ఉండగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ. 2లక్షల 75 వేల ఎల్వోసిని మంజూరు చేయించారు. అలాగే జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన కొదురుపాక కళావతి మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల 50 వేల ఎల్వోసిని, జగిత్యాల పట్టణ జెండా మహేళాకు చెందిన యండి. మజీద్ కూతురు మజాబా తంకిన్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల 50 వేల, జగిత్యాల పట్టణ హనుమాన్వాడకు చెందిన నలువల రమేష్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్వోసిలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు -2లో

## ఇంకా ఆలస్యమెందుకు?

**-అన్నదాతలను నష్టపరిహారం చెల్లించాల్సిందే..!!**

**-రైతుల కన్నీళ్లు తుడిచే బాధ్యత ప్రభుత్వానికి లేదా?**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 5:** ఇటీవల ఊహించని విధంగా వచ్చిన తుపానుతో కారణంగా హుజురాబాద్ నియోజకవర్గంలో రైతులందరూ కన్నీళ్ళ పర్యంతం అవుతున్నారని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తూ నిర్లక్ష్యం చూపుతోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు తప్ప ఇంతవరకు రైతులకు ఎలాంటి సాయం అందించకపోవడం దారుణమని, ఇది రైతాంగాన్ని మోసం చేయడమే అని మండిపడ్డారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులే లేవా? ఎందుకు ఈ తాత్సారం? మీకు చేతకాకపోతే దిగిపోండి.. అని ఆవేశంగా అన్నారు. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగం అవుతుంటే ఆదుకోవాల్సిన నేతలు మంత్రులు పదవుల కోసం పాకులాడుతున్నారని అయన ఎద్దేవా చేసారు. అకాల వర్షాలతో లక్షలాది ఎకరాలను వరి, పత్తి పంటలకు నష్టం జరిగిన అధికారులు ఇప్పటివరకు ఈ రైతుకు సాయం చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శమని అన్నారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని అన్నదాత లను ఆదుకోవడానికి ప్రభుత్వానికి మనసు రావడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణసాయంగా వరికి ఎకరానికి రూ. 25వేలు ప్రకటించి -2లో

# కొండగట్టు గిరి ప్రదక్షిణకు అపూర్వ స్పందన

**-కార్తీకపౌర్ణమి సందర్భంగా వేలాదిమంది పాల్గొన్న భక్తులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 5 :** ప్రతి పౌర్ణమికి కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తుండగా కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని బుధవారం గిరిప్రదక్షిణలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లానుండే కాకుండా హైదరాబాద్ నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా గిరి ప్రదక్షిణకు అపూర్వస్పందన లభించింది. జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుంటే కోరినకోర్కెలు తిరుతాయని భక్తుల నమ్మకం. బుధవారం జరిగిన ప్రదక్షిణను హైదరాబాద్ లోని చిలుకూరి బాలాజీ టెంపుల్ పూజారి ప్రారంభించి ప్రవచనం చేశారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం తోనే భక్తుల గిరిప్రదక్షిణ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతుందన్నారుబత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎన్నం కిషన్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ, వేముల కేశవరెడ్డి, ఎస్. ఉమా, కే.దివ్య, బి. రాజు, కే. పద్మ, గంద్ర మల్లారెడ్డి, సంకిటి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను గెంటేసిన కొడుకులు..



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 5:** జిల్లా కేంద్రానికి చెందిన కంచెటి నారాయణ, నర్సమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను వారి కొడుకులు మంగళవారం సాయంత్రం ఇంట్లోంచి గెంటి వేశారు. ధీంతో సదరు వృద్ధులు సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తన ఇంట్లో రాత్రి ఆశ్రయమిచ్చి బుధవారం ఉదయమే నారాయణ, నర్సమ్మ ల కొడుకులను, కోడళ్ళను అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు స్పందించి ఆ వృద్ధ తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పి, సమ్మతి పత్రం అసోసియేషన్ కు రాసిచ్చి వారిని ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు, పి.సీ. హన్మంత్ రెడ్డి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లిలో కిడ్నాప్ యత్నం కలకలం

**-కూతురి కిడ్నాప్ కు తల్లితండ్రుల యత్నం**
**-కులాంతర వివాహమే కారణం**



**చురకలు విలేకరి, ఎండపల్లి, నవంబర్ 5:** కన్న కూతురు కులాంతర వివాహం చేసుకుందని ఆమె తల్లిదండ్రులు కిడ్నాప్ కు యత్నించడం ఎండపల్లి మండలంలో కలకలం రేపింది. వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి గ్రామానికి చెందిన మర్రి రాకేష్ పెద్దపల్లి జిల్లా పాలకుర్తికి చెందిన ప్రియాంకలు ప్రేమించుకొని జూలై 27న వారు వివాహం చేసుకున్నారు. వివాహ అనంతరం వారు రాజక్కపల్లిలో నివాసం ఉంటున్నారు. గతకొన్ని రోజులుగా ప్రియాంక తన తల్లితో ఫోన్లో మాట్లాడుతుండగా, సోమవారం ప్రియాంక ఆరోగ్యం బాగులేకపోవడంతో తన తల్లిదండ్రులతో కలసి జగిత్యాలలోని ఒ ఆస్పత్రిలో చూపించుకొని తిరిగి రాజక్కపల్లికి బయలుదేరారు. అయితే ప్రియాంకను ఆమె తల్లిదండ్రులు బలవంతంగా తమతో తీసుకెళ్లడానికి యత్నించారు. దీంతో ప్రియాంక స్థానికుల సహకారంతో వెల్లటూర్ పోలీస్ స్టేషన్కు చేరుకోని తన తల్లిదండ్రులు తనను బలవంతంగా కిడ్నాప్ చేయడానికి యత్నించారని, కులాంతర వివాహం చేసుకున్న తనకు, తన భర్త రాకేష్కు తన పుట్టింటి వారి నుండి ప్రాణభయం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# మిత్రుడి చికిత్సకి ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, నవంబర్ 5:** మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన నామిడి రాము అనే యువకుడు ఇటీవలే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడి తలకు తీవ్రగా దెబ్బతగలడంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నాడు. బుధవారం రాము తోటి మిత్రులు 2015 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులందరూ కలసి చికిత్స నిమిత్తం రూ 27000 ఆర్థిక సహాయం అందజేశారు. తమతో చదువుకున్న తోటి మిత్రుడు రాము త్వరగా కోలుకుంటాడని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రతిఒక్కరు వాహనాలపై వెళ్ళేటప్పుడు జాగ్రత్త పడాలని తెలియజేశారు.

# ఇంకా ఆలస్యమెందుకు?

**మొదటి పేజీ తరువాయి...** నష్టపో యిన రైతులందరినీ ఆదుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులలో ఉన్న ధాన్యాలను, రోడ్ల వెంట ఆరబోసుకున్న ధాన్యాలను ఎలాంటి కండిషన్లు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న పరిస్థితులపై అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం రాశులను జరిగిన పంట నష్టాన్ని సర్వే జరిపించి రైతులకు న్యాయం చేయాలని తక్షణ సహాయ చర్యలు వెంటనే అందించాలని ఎమ్మెల్యేగా తాను కోరుతున్నట్లు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే కొనుగోలు చేసి కన్నీటి సంద్రంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...** కొనసాగించి నయనానందకరంగా నిర్వహించారు. పుష్కరిణి మధ్య భాగాన గల భోగ మండపాన్ని తీర్చిదిద్ది, అలంకృత మండపంలో వేదికపై లక్ష్మీ దేవి, లక్ష్మీ సహిత ఉగ్ర, యోగ నరసింహ స్వాముల చిత్ర పటాలను ఉంచి, ఆలయాల అర్చకులు, వేద మూర్తులైన బొజ్జా రమేశ శర్మ సాంప్రదాయ పద్ధతిలో విధివిధానంగా లక్ష్మీదేవికి గావించిన విశేష పూజలు కన్నులకు విందు చేశాయి. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు దీపోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించగా, మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దినేశ్, దేవస్థానం అర్చకులు భక్తులు పాల్గొన్నారు. అశేష భక్తజనం కోనేరు ఉత్తర ప్రవేశ ద్వారంనుండి, ఇరుకైన మార్గంగుండా క్రమపద్ధతిలో వెళ్ళి ప్రత్యేక పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈఅపురూప ఘట్టాన్ని రాత్రి చాలాసేపటి వరకూ, భక్తులు ప్రహారీ బయట నుండి వీక్షించి, అలౌకిక ఆనందాన్ని పొంది, తరించారు. స్థానిక సిఐ రామ్ నర్సింహా రెడ్డి, ఎస్ ఐ ఉదయ్ కుమార్, పోలీసుల ఆధ్వర్యంలో కోనేరులో అవాంఛనీయాలు జరుగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు గావించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పంచ సహస్రాధిక దీపాలంకరణ, ఆరాధనోత్సవ విజయవంతా నికి కారణభూతులైన దేవస్థానం సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, నూనెను అందించిన దాతలకు, దీపాలను వెలిగించుటలో సహకరించిన విద్యార్థులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, దేవస్థానం సిబ్బందికి, అర్చకులకు, ఆర్టీసీ, విద్యుత్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, పోలీసులు శాఖకు, ప్రత్యేకంగా కార్తీక పౌర్ణమి దీపారాధనలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ దేవస్థానం ఈఓ శ్రీనివాస్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

**గోదావరిలో స్నానాలు**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు చేరు కున్నారు. కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ అధికమైంది. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైన దిగా భావించ బడుతూ, ఈ మాసంలో చేయదగిన పుణ్య కార్య క్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, శ్రవణం, దీపారాధనం, దీప దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం కాగా, ప్రధానంగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాల కోసం భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. ఈ సందర్భంగా ఏటా సుదూర ప్రాంతాలనుండి భక్తులు, సాంప్రదాయాచరణాసక్తులు రావడం పరిపాటిగా మారింది. ఈనేపథ్యంలోనే నదీస్నానం, దైవ దర్శనార్థం అశేష భక్తులు క్షేత్రానికి అరుదెంచారు. ఉదయా త్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచ రించారు.

# సీఎం సహాయనిధి...

**మొదటి పేజీ తరువాయి...** ఆక్సిజన్ కొరత లేకుండా , ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పెద్ద సిలిండర్, ఆక్సిజన్ పైపులు మాతా శిశు క్రిటికల్ కేర్ యూనిట్కు అనుసంధానం చేశామని, నిరంతరం నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని, త్వరలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులకు దాదాపు టెండర్ ప్రక్రియ పూర్తిందని, రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహ, వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ఆహ్వానించి భూమి పూజ చేస్తామని తెలిపారు. చాలా ఖర్చు తో కూడిన పలు వ్యాధులతో పాటు, అరుదైన వ్యాధులతో బాధ పడుతున్న జగిత్యాలకు చెందిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. గత 2023కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కూడా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత సీఎంను కలిసి కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేశారన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విదంగా కృషి చె స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, తోట మల్లికార్జున్, మీర్ భాజీం అలీ, సయ్యద్ గౌస్, మల్లేష్, రవి, సత్తిరెడ్డి, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో...

**మొదటి పేజీ తరువాయి...**దేవుడు ఒక్కడేనని సర్వంతర్యామి అని అందరిలో అన్నిటిలో ఆ పరమాత్ముని చూసినవారే భగవత్ కృపకు పాత్రులు అవుతారని బోధించాడు. సర్వ మానవ సమానత్వాన్ని కాంక్షించాడు నిజాయితీతో కూడిన జీవితము ప్రధానమని చెప్పాడు మహిళలను గౌరవించాలన్నారు.ఇతరులను ఎలా గౌరవించాలి అందరి సంక్షేమం కొరకు ఏ విధంగా కృషి చేయాలి అనే విషయాలను అతని జీవితం నుండి నేర్చుకోవచ్చు అతని బోధనలను పాటించినట్లయితే ప్రపంచమంతా శాంతి సమానత్వము వెల్లి విరుస్తుందని సేవా భావము అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నారేంద్రుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్ వేముల దేవ రాజం, గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న పాల్గొన్నారు.

# గోదావరి పుణ్య స్నానాలు, కార్తీక దీపారాధనలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 5:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి తీరం,శ్రీపార్వతికోటేశ్వరస్వామి శైవ క్షేత్రం కార్తీక పౌర్ణమి పురస్క రించుకొని బుధవారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారిజాము నుండే భక్తులు వివిధ వాహనా ల్లో కోటిలింగాల బాటపట్టారు. గోదావరిలో పవిత్ర స్నానాల అనంతరం కోటేశ్వరస్వామి ఆలయంలో అభిషేకా లు, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకు న్నారు. కార్తీక పౌర్ణమి నాడు నదీస్నానం ఆచరించి నేతిలో తడిపిన వత్తులతో దీపా లను వెలిగించి శివుడిని ఆరాదిస్తే పాపా లు పరిహారమవడంతో పాటు ఇంటిల్లి పాది సుఖసంతో షాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.కోటిలింగాలలో భక్తుల కు కోరుట్ల కు చెందిన శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు వాలంటీ ర్ గా సేవలందించారు. గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఎలాంటి అవ్వాంచనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేశారు.ఆలయ పరిస రాల్లో కార్తీకశోభసంతరించుకుం ది.కోటేశ్వరస్వామికి పంచామృ తాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించిన అర్చకులు సాయంత్రం గోదావరి మాతకు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటిలింగాల తోపాటు ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పూదరి రమేష్,కార్య నిర్వాహ ణాధికారి కాంతారెడ్డి,ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్



**చురకలు విలేఖరి, పెగడపల్లి నవంబర్ 05:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు కొండంత అండ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతుల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో గత పది రోజుల నుండి నేటి వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, మండల కేంద్రంలో ఉన్న ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మండల కేంద్రంలోని పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత సోమవారం నుండి వరి ధాన్యాన్ని తూకం వేస్తూ మిల్లర్లకు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ..... మరో రెండు, మూడు రోజుల్లో మిగతా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని తూకం వేయించడం జరుగుతుందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడే ముందు గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు గాని, ప్రభుత్వ అధికారులు గాని ఐకెపి, పిఏసిఎస్ సెంటర్లను సందర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వరి ధాన్యం కొనుగోళ్లలో తప్ప తాలు పేరుతో క్వింటాలుకు ఐదు నుంచి పది కిలోలు కటింగ్ చేస్తూ రైతుల శ్రమను దోచుకొని కోట్ల రూపాయలను దండుకొని జేబులు నింపుకున్న బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రైతులను మంత్రి పట్టించుకోవడం లేదని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఉన్న ప్రేమ రైతులపై లేదని అనడం సరికాదని ఖండించారు. గత ప్రభుత్వంలో పని చేసిన మంత్రి ఈశ్వర్ మంత్రి హోదాలో గతంలో బతికపల్లి గ్రామానికి వచ్చినప్పుడు కొంత మంది రైతులు మంత్రిని కలిసి వరి ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించడం లేదని, తప్ప తాలు పేరుతో ఐదు నుండి పది కిలోలు కటింగ్ చేసి, రైతులకు అన్యాయం చేస్తున్నారనిఅడిగితే రైతులను మీ ఇష్టం ఉన్న కాడ ధాన్యాన్ని అమ్ముకొమ్మని, ప్రభుత్వం పూర్తిగా ధాన్యం కొనే రూలేమీ లేదని రైతులతో మంత్రి చెప్పిన విషయం గుర్తులేదా అని విమర్శించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రైతుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, అవసరం ఉన్నప్పుడల్లా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు పర్యవేక్షించేలా చర్యలు చేపడుతున్నారని కొనియాడారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పని చేస్తున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ రైతుల పట్ల, రైతు సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. త్వరలో జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నిక జరుగుతున్న దృష్ట్యా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రతిరోజు అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఫోన్ల ద్వారా మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారని ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ తెలిపారు.మంత్రి ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తడిసిన వరి ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు సేకరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, విజయభాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు తడగొండ రాజు, పూసాల తిరుపతి,బొడ్డు రమేష్, ముంజ మహిపాల్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్యాయం చేయాలని చూస్తే ప్రాణ త్యాగానికైనా తెగిస్తాం



**చురకలు విలేఖరి పెగడపల్లి, నవంబర్ 05 :** బీసీల రిజర్వేషన్లలో అన్యాయం జరిగితే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని, జనాభా ప్రాతిపాదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని పెగడపల్లి మండల బీసీ సంఘం అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్ హెచ్చరించారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం తో విజ యవంతంగా ముగిసింది. ఈ సందర్భం గా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేసి, రిలే నిరాహార దీక్షను విరమించారు. ఈ సందర్భంగా మండల బీసీ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్‌కుమార్ మాట్లాడుతూ..... పెగడ పల్లి మండల కేంద్రంలో చేసిన రిలే నిరాహార దీక్షకు పార్టీలకు అతీతంగా బీసీ కుల బాంధవులు మద్దతు పలికి సహకరించారని, బిసి నాయకులకు, కుల సంఘాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జనాభా లెక్కల ప్రకారం బిసిల రిజర్వేషన్ 60 శాతం ఉన్నప్పటికీ 42 శాతం ఇస్తామని అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి గవర్నర్ కు పంపితే, గవర్నర్ ఆమోదం తెలప కుండా బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, మా రిజర్వేషన్ మాకు వచ్చేంత వరకు మా పోరాటం ఆగదని, చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమం కేవలం ఇప్పుడు ఆరంభం మాత్రమేనని, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ముందు ముందు నిర్వహించే కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఉంటాయని, ఎవరైతే బీసీ రిజర్వే షన్లను అడ్డుకుంటున్నారో, వారికి రాబో యే రోజుల్లో బుద్ధి చెప్పి, తగిన మూల్యం చెల్లిస్తామని, మా రిజర్వేషన్ల ప్రక్రియను ఆపడానికి ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని డిమాండ్ చేశారు. బిసి నాయకులు గర్వంద శేఖర్ గౌడ్, ఉప్పు రవి, ముల్క రాజేశం, చిందం తిరుపతి, పుల్కం జలపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి పిఎస్ఆర్ ఆపన్న హస్తం

### -20 వేల ఆర్థిక సహాయం అందజేత.



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 5.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామానికి చెందిన కుటుంబపెద్ద తనుగుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడడంతో అతని కూతురు వైశాలి బీఫార్మసీ చదువుకోవడా నికి ఆర్థికఇబ్బంది ఏర్పడగా, ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు పొనుగోటీ శ్రీనివాసరావు ఆపన్న హస్తం అందించి రూ.20వేలు నగదు ఆర్థిక సహాయాన్ని బుధ వారం వారి కుటుంబసభ్యులకు అందజేసి ఆపద్బాంధవుడిగా నిలిచారు. దీంతో కుటుంబ సభ్యులు ఆపన్న హస్తం అందించిన పిఎస్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గండ్ర సుదీర్ రావు, రావు సుగ్రీవరావు, బి, రామస్వామి,రాజేశం,కోటయ్య, నరేష్,గంగయ్య స్థానికనాయకు లు పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామిని దర్శించుకున్న పిఎస్ఆర్ దంపతులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 5 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు దంపతులతోపాటు గండ్ర సుదీర్ రావు దంపతులు కోటేశ్వర స్వామిని దర్శించుకొని స్వామి వారికి అభిషేకం తోపాటు ప్రత్యేక పూజలునిర్వహించారు. కార్తీక దీపారాదన గావించారు. అనంతరం అర్చకులు వారికి స్వామి వారి శేషవస్త్రంతో, ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత మండలం లోని చర్లపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన పిఎస్ఆర్ ను ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఆలయ ఈ ఓ కాంతారెడ్డి, ధర్మకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 5:** ధర్మపురి పట్టణంలోని పేకా ట స్థావరంపై జగిత్యాల జిల్లా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీ సులు దాడులు చేశారు. పట్టణంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పోలీసులు దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.4200 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షింలేదని సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## గుట్ట రాజేశుని సన్నిధిలో టౌన్ సీఐ పూజలు

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 5 :** జగిత్యాల గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో బుధవారం జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా గుట్టపై కొలువైన శివుడికి సీఐ కరుణాకర్ అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గుంటి జగదీశ్వర్ గోత్ర నామాధులతో సీఐ కరుణాకర్ పేరిట అర్చన చేసి ఆశీర్వదించారు. అనందరం ఆలయం పక్షాన సీఐని అర్చకులు జగదీశ్వర్ సన్మానించారు.

# కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి వేడుకలు





రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రాచీన పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలు బుధవారం వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. జాతర సమయాన్ని మరపించి, భక్తులు, యాత్రికులు, స్థానికులు ఉదయాత్ పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థానంలోని ప్రధానాలయాల ముందు నిలుచున్నారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ పద్యాలతో పవిత్ర జలాలతో, స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజు, ప్రసన్నాంజనేయ, శ్రీరామ లింగేశ్వరా లయాలలో ఉదయం నుండి ప్రత్యేక ఆర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణ ఆది కార్యక్రమాలను నిర్వహించగా, భక్తజనం ప్రత్యేక పూజాదికాలు చేయించి, మొక్కులు తీర్చు కున్నారు. శ్రీవేణుగోపాల, శ్రీవేంకటేశ్వర ఆలయాల మధ్యగల ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజ లొనరించారు. క్షేత్ర పౌరోహితులు పాలెపు బద్రీనాథ్‌కు, అర్చకులకు ఉసిరికల, దీపాలను దానం చేసుకున్నారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో దొప్పలతో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణాలను ఆచరించారు. ఆలయాల అర్చకులు పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయ సిద్ధ పూజలను చర్యలు చేశారు. కార్తీక మాసం శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసమని, కార్తీక మాసం అందునా పౌర్ణమి అత్యంత ప్రధానమూ, పరమ పవిత్రమూ అని ధర్మపురి దేవస్థాన ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేశ శర్మ అన్నారు. రమేశ శర్మ దేవస్థానంలో మాట్లాడుతూ, మానవులకు కావలసిన ఆహార ధాన్యాలలో, పండ్లలో చంద్రుడు కురిపించు వెన్నెల ద్వారా అమృతాన్ని నింపడం జరుగు తుందన్నారు. ఈరోజు చంద్రుడు భూమికి అతి దగ్గరగా లంబముగా నుండు నని, దగ్గరకు వచ్చే ఆలౌకిక ఘట్టాన్ని దీపాలతో స్వాగతించడం సత్సాంప్రదాయ మన్నారు. సముద్ర మధనంలో చంద్రుడు, లక్ష్మీదేవిలు కార్తీక పౌర్ణమి రోజునే ఉద్భ వించారని, కనుక ఇది గొప్ప యోగంగా భావించ బడుతున్న దన్నారు. ధర్మపురి క్షేత్రంలోని బ్రహ్మదేవునిచే నిర్మితమైన పుష్కరికి (కోసరు) లో ఈరోజున పంచ సహస్ర దీపాల జ్యోతులతో చంద్రునికి ఆహ్వానం పలికే వినూత్న కార్యక్రమం భక్తి ముక్తి ప్రదాయకమన్నారు.

**-అలవైకుంఠ పురియై అలరారిన ధర్మపురి**

దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవ నార సింహ క్షేత్రాలలో నొకటిగా, గంభీర గౌతమీ తటమున వెలసి, వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా, నిత్య భక్తజన సందడితో అలరారుతున్న ధర్మపురి క్షేత్రం, కార్తీక మాసోత్సవ వేడుకలలో అత్యంత ముఖ్యమైన పౌర్ణమి సందర్భంగా బుధ వారం అపర వైకుంఠపురియై అలరారింది. రాష్ట్రంలోని మారు మూలల నుండేగాక రాష్టేతర దూర ప్రాంతాల నుండి సనాతన వారసత్వ ఆచారంలో భాగంగా గోదావరి నదిలో కార్తీక స్నానాలు, దైవ దర్శనాభిలాషులై ఏతెంచిన జానపదుల బృందగానాలు, భగవన్నామ స్మరణలు, జయజయ ధ్వనాలు, మంగళ వాద్యాలు, విధివిధాన వేదోక్త పూజలు, భక్తి సంగీతాలు మమేకమై క్షేత్రంలో భక్తి పారవశ్యం అంబరాన్ని చుంబించింది. పిల్లా పాపలతో, నెత్తిన మూటా ముల్లెలతో, తమ మొక్కులు చెల్లించడానికి తరలి వచ్చిన భక్తుల, యాత్రికులతో ప్రాచీన క్షేత్రం అశేష జనసంద్ర మైంది. కార్తీక పౌర్ణమి నాడు క్షేత్రానికి అరు దెంచిన భక్తుల వెల్లువ జాతర సమయాన్ని తలపించింది. ప్రధాన రహదారి నిండి పోయి రాకపోకలు స్థంభించిన వేళ క్యూలైన్లను మళ్ళించే చర్యలు చేపట్టి క్రమబద్ధీకరించడంపై దృష్టి కేంద్రీకరించారు. నరసింహ శతక పద్యాలు, అన్నమయ్య కీర్తనలు, త్యాగరాజ కృతులు, భక్తి సంగీతాలు, అలౌకిక ఆనందాన్ని ఆస్వాదింపజేస్తూ, ఆధ్యాత్మిక లోకాల్లో విహరింప జేశాయి.

# ఆలయాలలో కార్తీక పౌర్ణమి శోభ






చురకలు విలేఖరి : పెగడపల్లి నవంబర్ 05 :లి జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో ఉన్న శైవ క్షేత్రాలకు కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. పెగడపల్లి మండల కేంద్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడి, శివనామ స్మరణతో మారుమోగాయి. ఈ ఆలయాలలో పూజించబడే శివలింగం (స్వయం భూ) ఆవిర్భావం నుండి అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తుంది.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని వేడుకలను బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిపారు. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, నైవేద్యాలు సమర్పించి, ఆలయాల ముందు దీపాలు వెలిగించి, భక్తులు దానధర్మాలు చేస్తూ, పరమేశ్వరుని ఆశీస్సులు పొందారు. పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పరమేశ్వరుని విగ్రహ సెట్టింగ్, వినాయక విగ్రహ సెట్టింగ్, గోమాత విగ్రహ సెట్టింగ్ ఆకర్షణగా నిలిచి, భక్తులను ఆకట్టుకున్నాయి. బుధవారం రాత్రి భక్తులు వెలిగించిన కార్తీక దీపాలతో ఆలయంతో పాటు ఆలయ ఆవరణం కాంతులతో విరాజిల్లింది. మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయం, లక్ష్మీ నరసింహ ఆలయం, బతికపల్లి గ్రామంలోని శివాలయంతో పాటు నంచర్ల గ్రామంలోని రామాలయంలో భక్తులతో పాటు పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు ఆలయాలను సందర్శించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు అభిషేకాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 5 :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో బుధవారం గురునానక్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిక్కు మత స్థాపకులు గురునానక్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, సిక్కు సోదరులకు శుభాకాంక్షలు, వినయం, సేవాభావంతో జీవితాన్ని గడపాలని చెప్పిన గురునానక్ సందేశం సదా అనుసరణీయమన్నారు. గురునానక్ ప్రవచించిన ప్రేమ, కరుణ, మానవతా సందేశాలు అందరినీ సరైన మార్గంలో నడిపిస్తాయని ఆయన ఆకాంక్షించారు. శ్రమ గౌరవాన్ని, సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోవాలని గురునానక్ బోధించారని ప్రజలు సోదరభావం, సామరస్యం, ఆత్మగౌరవంతో జీవించాలనే చింతనను ప్రపంచానికి చాటి చెప్పారని సీఎం కొనియాడారు. గురునానక్ జీవితం, ఆయన బోధనలు మానవాళికి నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి అక్కిన పెల్లి కాశీ నాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, సమరసత వేదిక అధ్యక్షుడు గంగాధర్ నరేంద్రుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్, వేముల దేవ రాజం, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, మాజీ కౌన్సిలర్ బండారీ మల్లికార్జున్, తునికి అంజన్న, చిలుక రాజన్న, బా శెట్టి ప్రభాకర్, ఎడవుల వెంకటరెడ్డి, సిరిపురం గంగారం, గణపతి నరేందర్, రాజు, ఆర్ఎస్ఎస్ వీరన్న, చిలూక సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వానం




**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 5 :** జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయంలో నవంబర్ 7 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ డిస్ట్రిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ 2025-26 ప్రారంభ కార్యక్రమానికి హజరు కావాలని కోరుతూ నిర్వహకులు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి చన్ను వెంకటేష్, యూత్ నాయకులు ఎం.ఏ.ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో రాయికల్ వాసి మృతి



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 5:** రాయికల్ పట్టణానికి చెందిన సుతారి ధర్మయ్య (44) గల్ఫ్ కార్మికుడు సౌదీ అరేబియాలోని జిద్దాలో రోడ్డును దాటుతుండగా ప్రమాదవశాత్తు వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బుధవారం కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. పట్టణంలోని భీమన్నవాడకు చెందిన ధర్మయ్య గత 15 ఏళ్లుగా ఉపాధి కోసం సౌదీకి వెళ్ళగా అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య,కొడుకు,కుమార్తె కాగా మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకోవచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 5 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి అని రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్ అన్నారు.మంగళవారం రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆయన నియమించారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ ఆదేశాల మేరకు రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్



ఆధ్వర్యంలో సుందిల్ల యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.సుందిల్ల యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలో అధ్యక్షుడు ఈగ ప్రశాంత్,ఉపాధ్యక్షుడు జనగామ భరత్,ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి శివమణి,కార్యదర్శి జనగామ బాను ప్రకాష్,కోశాధికారి బేతి సాయి వర్ధన్,అధికార ప్రతినిధి ఎర్రెడ్డి ప్రసాద్,ప్రచార కమిటీ కన్వీనర్ చీమల రాజేష్,కార్యవర్గ సభ్యులుగా సిరిపురం భరత్, బేతి రాము,బేతి లక్ష్మణ్,పాపని రాజు,పిట్టల భరత్,గడ్డం సాయి, వర్షిత్, సమ్మెట రాకేష్,చొప్పరి రాకేష్, జనగామ వినాయక్,నరెడ్ల శ్రవణ్‌లను ఎన్ను కోవడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్ మాట్లాడుతూ...పార్టీని భలోపేతం చేయడానికి ఉత్సహంగా పనిచెయ్యాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సుందిల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ కృష్ణస్వామి,దాసరి పృథ్వి.గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మార్క స్వామి గౌడ్,కొరకొప్పుల సత్యం గౌడ్, మాటూరి లక్ష్మణ్,రామ్మూర్తి పెగా నాగేందర్,జనగామ భరత్, హరీష్ రెడ్డి,సిరవెన సాగర్,యువజన కాంగ్రెస్ నాయుకులు,సీనియర్ కాంగ్రెస్ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగుల అన్ని రకాల

# పెండింగ్ బిల్లులకు బడ్జెట్ కేటాయించండి

**-మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**

**చురకలు విలేఖరి,హుజురాబాద్, నవంబర్, 05 :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా లకు తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ టి ఎం ఈ ఎస్ ఏ రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ బుధవారం సంఘం పక్షాన వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది.దాదాపు రెండు సంవత్సరాల నుండి వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న అన్ని కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగులు పెన్షనర్లు ఉపాధ్యాయులు కార్మికులకు



సంబంధించిన అనేక రకాల పెండింగ్ బిల్లులు అన్ని పెండింగ్ ఉండటం వలన ప్రభుత్వ ఉద్యోగులు మానసికంగా కుమిలిపోతున్నారని ఫారుక్ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా అన్నారు కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని అనేక రకాల ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ మెడికల్ బిల్స్ సలిండర్లు లీవ్ తోపాటు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులు పెండింగ్ ఉండటం వలన పదవి విరమణ చేసిన ఉద్యోగులు మానసికంగా కుమిలిపోతున్నారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఫారూఖ్ ఆవేదన వ్యక్తం చేశారు కనుక ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా జోక్యం చేసుకొని వెంటనే ప్రభుత్వం వద్ద అనేక రకాల పెండింగ్ బిల్లులకు సంబంధించిన బడ్జెట్ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందిన పెన్షనర్లకు ఆదుకోవాలని ఫారూఖ్ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రతిసారి క్యాబినెట్ మంత్రులతో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమావేశం జరిగినప్పుడు మీ యొక్క నిధులు మంజూరు చేస్తామని హామీ ఇస్తున్నారు కానీ ఆ హామీలను ఇప్పటివరకు నిలబెట్టుకోకపోవడం చాలా అన్యాయమని రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులకు నెలవారి జీతాలు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వటం జరుగుతుంది కానీ అనేక రకాల ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన బిల్లులు కొన్ని నెలల నుండి పెండింగ్లో ఉన్నాయి ఆ యొక్క బిల్లులను వెంటనే మంజూరు చేసి ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా బాధ్యతని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఫారూఖ్ అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ఖజానా లో పెండింగ్ ఉన్న అనేక రకాల ప్రభుత్వ ఉద్యోగుల బిల్లులు జిపిఎఫ్ మెడికల్ బిల్స్ సాలండర్ లీవ్ అనేక రకాల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఫారూఖ్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ షిరిడి సాయి ఆలయంలో కార్తీక పౌర్ణమి హారతి

**-విశేష సంఖ్యలో హాజరైన భక్తులు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 5 :** మంథని పట్టణంలోని తమ్మి చెరువుకట్ట వీధిలో గల శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో కార్తీక పౌర్ణమి పుణ్య తిథిని పురస్కరించుకొని బుధవారం ఉదయం ఉదయం 6 గంటలకు లోక కళ్యాణార్థం మన ఇంటి హారతి కార్యక్రమములో భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఆడపడుచులు తమ ఇంటి నుండి మంగళహారతి తీసుకువచ్చి స్వామివారికి సమర్పిం చారు.ఉదయం 6 నుండి 6-30 వరకు సామూహికంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ 45 నిమిషముల పాటు శేజ హారతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు.హారతి కార్యక్రమం అనంతరం ఎవరి ఇంటికి వారు వేళ్ళాలని ఆయన అన్నారు.బాబా ఆలయంలో హారతి కార్యక్రమంలో పాల్గొంటే బాబా



సంపూర్ణ కృపకు పాత్రులు అవుతారని ఆయన పేర్కొన్నారు.కార్తీక పౌర్ణమి రోజున ఆలయాల్లో దీపాలు వెలిగించడం మన సాంప్రదాయమని ఈ హారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## కోఆర్డినేషన్ కమిటీ సభ్యునిగా శశి భూషణ్ కాచే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 5 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా మంథని కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అడ్వకేట్ శశి భూషణ్ కాచేను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమీటీ ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమీటీని అఖిల భారత కాంగ్రెస్ కమీటి తెలంగాణ ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ కమారి మీనాక్షి నటరాజ్ అనుమతితో 13 సభ్యులతో పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం రోజున నియామకపు ఉత్తర్వు జారీ చేసారు.ఈ కమీటీలో మళ్లీ తన పేరు పేరు సిఫార్సు చేసిన ఐటి&పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి,పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు కి,ఛైర్మన్ పి. రాజేష్ కుమార్ కి, నియమించిన పిసిసి అధ్యక్షులుబి.మహేశ్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు శశి భూషణ్ కాచే తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 5 :** కమాన్‌పూర్ మండలంలో వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఇప్పటికే చాలామంది రైతులు వరి ధాన్యాన్ని కోయించడం జరిగిందని ప్రస్తుతం చాలా వరకు పొలాలు కోత దశలో ఉన్నాయని ఇప్పటివరకు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందుల పాలవుతున్న రవి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యం నల్లబడ్డ కొనుగోలు చేయాలని మొలకెత్తిన ధాన్యమైన ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. అలాగే చాలా వరకు పొలాలు ఇటీవల కురిసిన వర్షాలకు పడిపోవడం జరిగిందని వాటికి నష్టపరిహారం ప్రభుత్వం రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. మళ్లీ మబ్బులు కమ్ముతున్నాయని దీంతో రైతన్నలు దిగాలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వ పరంగా వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 5 :** గ్రామాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఎలబోతారం గ్రామానికి చెందిన పైడి అజయ్ తండ్రి మహేష్ మరియు వల్లంపహాడ్ గ్రామానికి చెందిన భాశవేణి రాజు తండ్రి రాజయ్య అనునతడు తన యజమాని అయిన బుజ్జం తిరుపతి తండ్రి దేవయ్య సూచనల మేరకు వల్లంపహాడ్ వాగు నుండి ఇసుకను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండగా కరీంనగర్ రూరల్ పోలీసులు తీగలగుట్ట పల్లి లోని రైల్వే గేటు వద్ద పట్టుకున్నారు, నిందితుల మీద కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది, ఎవరైనా గతంలో అక్రమ ఇసుక రవాణా చేసి ఉండి మరొకసారి అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే వారి యొక్క ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామని వారిపై పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.



# ఆధ్యాత్మికవేత్తలకు ఆనందదాయకం కార్తీక మాసం

**-విశిష్టత కలిగిన కార్తిక పున్నమి**
**-శివాలయాల్లో భక్తుల రద్దీ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 5 :** కార్తీక మాసంలో ఎంతో విశిష్టత కలిగిన పౌర్ణమితికి రోజు బుధవారం కమాన్ పూర్ లోని శ్రీ ఆదివరాహ స్వామి ప్రాంగణం మరియు శివాలయం భక్తుల రాకతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఆలయాల్లో విశేష సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఉదయం 5 గంటల నుండి భక్తులు తరలి రావడంతో పండుగ వాతావరణం నెలకొంది.

**కార్తీక మాసం విశిష్టత**

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి ఒక విశిష్టమైన పర్వదినం. ఆధ్యాత్మిక వేత్తలకు, భక్తులకు ఆనందాన్ని పంచి ఇచ్చే పండుగ కార్తిక పౌర్ణమి. తెల్లని వెన్నెల రాత్రులకు పేరెన్నికగన్న కార్తికం శరత్కాలం నింగికి నేలకు శోభను చేకూరుస్తుంది'.వానాకాలంలో దేవ లోకాలకు తరలిపోయిన రాజహంసలు శరత్కాలం రాగానే క్రౌంచ పర్వత రంధ్రం ద్వారా తిరిగి భూలోకానికి వస్తాయని శాస్త్రాలు చెప్పబడింది. ఆధ్యాత్మిక పరులకు కార్తీక పౌర్ణమి ఆనందదాయకం. దానికి అనువైన రోజు కార్తిక పున్నమి. కార్తీక మాసాన్ని వెన్నెల మాసం అని అమృత, మానద, పూష, తుష్టి, పుష్టి, రతి, ధృతి, శశిని, చంద్రిక, కాంతి, జ్యోత్స్న, శ్రీ, ప్రీతి, అంగద, పూర్ణ, పూర్ణామృత- అనే పదహారు కళలతో నిండుగా వెలిగే పున్నమి చంద్రుడి అతిలోక సౌందర్యాన్ని తనివితీరా ఆస్వాదించాలంటే కార్తిక పౌర్ణమిని మించిన రోజు లేదని శాస్త్ర ప్రవచనము చెప్తున్నాయి.

# కన్నుల పండుగగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి రథోత్సవం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 05 :** కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం రాత్రి రథోత్సవ వేడుకలు కన్నులపండుగగా జరిగాయి.ఆలయ కమీటీ అధ్యక్షులు గుండం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారిని ఆలయంలో సాయంత్రం 4:00 గంటలకు రథ ప్రతిష్టరథ హెూమం 6 :00గంటలకు నిత్యా రాధన నివేదన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ తరువాత గరుడ వాహనంపై డప్పు చప్పుల్లతో మోలతాళాలతో భక్తి శ్రద్దలతో గ్రామస్తులు మహిళా భక్తులు భజనలు చేస్తూ పశువుల సంతలోని రథం వరకు పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకవెళ్ళారు.ఈ సందర్భంగా భక్తులకు దర్శన భాగ్యం కలిగింది.రథాన్ని వివిధ రంగులతో పేయింటిగ్ వేయించి వివిధ రకాల పూలతో రంగు రంగల విద్యుత్ దీపాలతో చూడ ముచ్చటగా ముస్తాబు చేశారు.శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి విగ్రహాలను రథంలో ప్రతిష్టించారు. అనంతరం లడ్డు వేళం వేశారు. అనంతరం రథంపై భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు.రథాన్నీ పశు వుల హాస్పిటల్ నుండి అల్లం మల్లయ్య ఇంటివరకుభక్తులు పోటీపడి రథాన్ని శ్రీ వేణుగోపాల స్వామి గోవిందా,,,,, గోవిందా,,, అని స్మరిస్తూ ముందుకు లాగారు.శ్రీ వేణుగోపాల స్వామి గోవిందా,,,,,గోవిందా,,,అనే నామస్మరణ తో రథోత్సవం మారు మోగింది. అంతకుముందు హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహెూ త్సవం,పట్టాభిషేకం,పూజ కార్యక్రమాల ను ఆలయ అర్చకులు నవీన్ చార్యులు వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు,దాతలు,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది.అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి డాక్టర్ అభినయ్ లు భక్తులకు స్వామి వారి కళ్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమం




నిర్వహించారు.ఆలయానికి రథానికి పూల అలంకరణ ఎన్నారై దుబాయ్ రాదారపు సత్యం తన స్వంత ఖర్చులను వెచ్చించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుండం సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు పందిల్ల లింగం గౌడు , శ్యామంతుల అనిల్ కుమార్ కోశాధికారి గడ్డం జితేందర్ ప్రతినిధులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి గన్నపద్మారెడ్డి, సనుగుల ఈశ్వర్ మేగి నరసయ్య, నేవూరి వెంకట్ నరసింహారెడ్డి, బోమ్మకంటి రవీందర్ గుప్తాలు పాల్గొన్నారు. రథోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నాయకులు నేవూరి రవీందర్ రెడ్డి, సద్ది లక్మారెడ్డి,బండారి బాల్రెడ్డి నంది కిషన్,సందుపట్ల లక్ష్మారెడ్డి, గంట వెంకటేష్ గౌడ్, నంది నరేష్, గుండాడి వెంకట్ రెడ్డి, జర్నలిస్టులు గౌరీ శంకర్ పెంటం శ్రీనివాస్,చెట్కూరి తిరుపతి గౌడ్ యమగొండ పద్మా రెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు, ఎల్లారెడ్డిపేట గ్రామస్తులు వివిధ గ్రామా ల ప్రజలు మహిళలు పాల్గొన్నారు.సి,ఐ శ్రీనివాస్ గౌడ్,ఎస్ ఐ,రాహుల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏడాది కాలంగా క్యాన్సర్‌తో ఇబ్బందిడుతున్న కుటుంబం

**-నేడు భర్త బ్రెయిన్ ట్యూమర్‌తో కోమాలోకి**
**-కన్నతండ్రి లేడు కట్టుకున్నోడు హస్పిటల్‌లో**
**-అయోమయంలో 'ఆశా' కార్యకర్త కుటుంబం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, నవంబర్ 05 :** తనతోటి స్నేహితులతో ఆడుతూపాడుతూ ఉన్న వయసులోనే కన్నతండ్రి మృతి చెందిన నాటి నుంచి కుటుంబ సమస్యలు వెంటాడుతున్న ఓ ఆశా కార్యకర్త నేడు భర్త సైతం మెదడులో రక్తం గడ్డకట్టడంతో కోమాలోకి వెల్లగా పుట్టెడు దుఖంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెలితే మండల కేంద్రానికి చెందిన కొర్రి రామవ్వ-బాబు దంపతుల ఒక్కగానోక్క కుమార్తె స్వప్న(లత) చిన్న



తనంలో ఉండగానే తండ్రి బాబు మృతి చెందాడు. రామవ్వ తన కూతురు ఏలోటూ రాకుండా పోషించుకుంది. దుమాలకు చెందిన నీరెంక రవితో వివాహం జరిపించగా వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె జన్మించింది. ఇక తన కుటుంబానికి ఏ లోటూ లేకుండా చిన్న కుటుంబం సంతోషంగా గడుస్తుందని ఆశ పడింది. గ్రామంలో ఆశావర్కర్‌గా పని చేస్తూ ఊరందరికీ తలలో నాలికలా ఉండేది. ఈ లోగా లతకు గత ఏడాది క్రితం ఒంట్లో బాగుండక పోవడంతో హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకోగా క్యాన్సర్‌గా నిర్ధారితమైంది. దీంతో దాతలు, అధికారులు తలా కొంత సాయం చేయగా తాము సైతం అప్పు తెచ్చుకుని చికిత్స చేయించుకుం టుండ గా గ్రామంలో సెంట్రింగ్ పనులు చేసుకుంటూ రవి కొంత కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. బుధవారం ఉదయం తల విఫరీతంగా నొప్పి ఉందని చెప్పి ఇంటి ముందు కూర్చొని కుప్పకూలిపోయి నోటి మాట లేకుండా పడిపోయాడు. దీంతో మండల కేంద్రంలోని అశ్వినీ హాస్పిటల్‌కు తరలించగా పరిస్థితి విశమంగా ఉందని చెప్పడంతో అక్కడ నుంచి చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు. పుట్టెడు బాధల్లో ఉన్న ఈ నిరుపేధ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సాయం చేయాలనుకునే వారు 8309071003 కు ఫోన్‌పే చేయాలని కోరారు.

## ప్రభుకు డాక్టరేట్ రావడం అభినందనీయం

**- నిత్య జనగణమన రూపకర్త పింగళి ప్రశాంత్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 5 :** ఇటీవల తమిళనాడు రాష్ట్రం లోని హెూసూర్ నగరంలో ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం అభినంద నీయం ఈ సందర్భంగా వారిని శాలువతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిత్య జనగణమన రూపకర్త, ఖాజిపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈయన సొంత లాభం కొంత మానుకొని, పొరుగు వారికి సహాయ పదవోయ్ అన్న విధానంగా ఎప్పుడూ నవ్వుతూ తనకు ఏ కష్టం వచ్చిన ఇబ్బందులు కనిపించకుండా ఉంటూ ఎప్పుడైన, ఎవరికైనా అవసరం, ఆపద వచ్చిందంటే తానున్నానంటూ ఉడతా భక్తిగా ఏదో రకమైన సహాయం చేస్తూ పోతూనే ఉంటాడు, సమాజంలో ప్రతి సమస్య తన దృష్టికి వస్తె తన వంతు ప్రయత్నం చేస్తూ, నాకు తెలిసి దశాబ్దా కాలంగా నిస్వార్ధంగా సమాజ సేవ చేస్తూన్న ఆయన్ని గమనించాలని,హీ ఇస్ కైండ్ హార్టెడ్ పర్సన్.ఇస్ బ్రాడ్ మైండెడ్,ఐ పౌండ్ ఆఫ్ యు అంటూ అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యం.డి నసీరుద్దీన్, అన్వర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ పై సస్పెన్షన్ వేటు వేయాలి

**-ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ పెద్దపల్లి జిల్లా నవంబర్ 5 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ జమ్మికుంట బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. గురుకులంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిశీలించడానికి వెళ్లిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దార మధును ప్రిన్సిపాల్ గేటు వద్ద అడ్డుకుని, దురుసుగా ప్రవర్తించడాన్ని ఎంఆర్పిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి రాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అంబాల రాజేందర్ ఆరోపించారు. దీనికి ఉదాహరణగా, అక్టోబర్ 29 న గురుకులం లోని ఓ విద్యార్థికి కరెంట్ షాక్ తగిలిన కీలక విషయాన్ని సైతం ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులకు తెలియకుండా దాచిపెట్టారని ఆయన వెల్లడించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భద్రతలను పర్యవేక్షించడానికి వచ్చే నాయకులను అడ్డుకోవడం అంటే, ఇది కేవలం మర్యాద లేని చర్య మాత్రమే కాదని, విద్యార్థుల సంక్షేమాన్ని అవమానించినట్లే అని అంబాల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టి జి పి ఏ రాష్ట్ర నాయకులు దార మధు గత పదేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల విద్యార్థుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని, అలాంటి మంచి నాయకుడిని అవమానించడం అంటే సామాజిక హితం కోరే వారిని అవమానిం చినట్లే' అని ఆయన స్పష్టం చేశారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా, సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రి వెంటనే స్పందించి, ఆ ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని అంబాల రాజేందర్ డిమాండ్ చేశారు.

## కెసిఆర్ నగర్ నూతన కమిటీ అధ్యక్షులుగా చెన్నయ్య



**చురకులు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ నూతన అధ్యక్షులుగా చెన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గంట శ్రీహరి గౌడ్ కోశాధికారిగా పుల్లక్ వినీత్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాలనీ వాసుల ఏ సమస్య ఉన్నా అధికారుల నాయకుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషిచేస్తామని నూతన కమిటీ ప్రకటించింది, కెసిఆర్ నగర్ లోని 14 బ్లాక్ లకు చెందిన 168 కుటుంబాలు ఏకమై సమావేశం నిర్వహించినూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి,

# చదువుల సరస్వతులు.. కోల్బెల్ట్ విద్యార్థినులు...

**-ఎంబీఏలో ఆరుగురికి దక్కిన బంగారు పతకాలు**
**-సత్తా చాటిన “ఖని” పీజీ కళాశాల విద్యార్థినిలు**
**-7న ‘వర్సిటీ’ స్నాతకోత్సవంలో స్వీకరణలు**



















**చురకలు ప్రతినిధి (కమాన్ పూర్) గోదావరిఖని నవంబర్ 5 :** పట్టుదల... ఆత్మ విశ్వాసం...క్రమశిక్షణ, ఏకాగ్రత... ఇది అమ్మాయిల్లో ఎక్కువనే చెప్పాలి. ఉన్నత విద్యా రంగంలో తమ ప్రతిభను చాటుకుంటున్నారు.2019 నుండి 2023 వరకు ఎంబీఏ కోర్సులో కోల్ బెల్ట్ ఏరియా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన అమ్మాయిలు చదువుల తేజలుగా పేరును సార్ధకం చేసుకున్నారు. ఒకరు, కాదు...ఇద్దరు కాదు... పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఆరుగురు అమ్మాయిలు బంగారు పథకాలను గెలుచుకున్నారు. గోదావరిఖని ప్రభుత్వ యూనివర్సిటీ పీజీ కళాశాల విద్యార్థినిలు ఎంబీఏ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను చాటుకొని సత్తాను చాటారు.పీజీ కళాశాలకు చెందిన దూడెం తరుణ 2019- 2020 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు పొందినందుకు బంగారు పథకాన్ని సాధించారు.అలాగే ఫైనాన్స్ విభాగంలో అత్యధిక మార్కులు పొందినందుకుగాను మరొక బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. 2019- 20 విద్యా సంవత్సరంలో హెచ్ ఆర్ విభాగంలో మునిగంటి మౌనిక అత్యధిక మార్కులను సాధించి గోల్డ్ మెడల్ అందుకోబోతున్నారు. 2020-21లో ఫైనాన్స్ విభాగంలో దేవులపల్లి ఉషశ్రీ కి బంగారు పతకాలు సాధించింది. 2021-22 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు సాధించినందుకు,ఫైనాన్సు విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను పున్నం కళ్యాణి రెండు బంగారు పథకాలను దక్కించుకున్నారు.అదే విధంగా 2021-22 విద్యాసంస్థల్లో హెచ్ఆర్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు కందూరి కళ్యాణి బంగారు పతకం గెలుచుకుంది. 2022- 23లో ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు సాధించడంతోపాటు ఫైనాన్సు విభాగంలో అత్యధిక అత్యధిక మార్కులు పొందినందుకు చిట్టవేణి సాగరిక రెండు బంగారు పథకాలను దక్కించుకుంది.గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన ఆరుగురు అమ్మాయిలు తొమ్మిది బంగారు పథకాలను సాధించి కళాశాలకు కళాశాల పేరు నిలబెట్టారు. 7 వ తేదీన జరగబోయే శాతవాహన యూనివర్సిటీ ద్వితీయ స్నాతకోత్సవంలో గోదావరిఖని పీజీ కళాశాలకు చెందిన విద్యార్థినిలు బంగారు పథకాలను స్వీకరించనున్నారు. బంగారు పథకాలు సాధించిన విద్యార్థి నీలను ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్,అధ్యాపకులు డాక్టర్ రవి,డాక్టర్ ప్రసాద్,సావిత్రి,అజీజ్, సల్మా సుల్తానా,డాక్టర్ సుధా,డాక్టర్ అంబికా ,డాక్టర్ రఘుపతి,అనిల్ కుమార్, రమ్యశ్రీ ,రవీందర్ అభినందించారు.

# శ్రీ మహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**-కన్నుల పండుగగా సాగిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 5 :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. సత్యనారాయణ స్వామి వ్రతాలకు నేడు శ్రీ మహాశక్తి దేవాలయం ఒక తెలంగాణ అన్నవరంగా మారింది. దేవాలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మండపం వేయగా, అందులో సామూహికంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా జరిగింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆలయ వేద పండితులు ఇట్టి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శివ కేశవుల ఆరాధనకు ముఖ్యమైనది.ఈ మాసంలో ప్రతి ఒక్కరూ చేసే పవిత్రమైన పూజ సత్య నారాయణ స్వామి వ్రతం.ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల,సత్యనారాయణ స్వామిని పూజించడంవల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కష్టాలనుండి విముక్తి లభిస్తుందని, విశేషంగా కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా భార్యాభర్తలు ఆనందంగా ఉండేందుకు ఈ సత్యనారాయణ స్వామి వారు కాపాడుతారని హిందువుల విశ్వాసం. ప్రజల యొక్క పాపాలను, బాధలను, కష్టాలను తీర్చే వ్రతం ఈ సత్యదేవుని వ్రతమని సాక్షాత్తు విష్ణుమూర్తి నారదునికి చెప్పినట్లు పురాణాలు మనకు చెబుతున్నాయి. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో బుధవారం రోజున చేపట్టిన శ్రీరమా సత్యనారాయణ స్వామి వ్రత మహెూత్సవంలోచి అశేష సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.పూజ అనంతరం ఆలయ అర్చకులు వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదంతో పాటు ఆశీర్వదించారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు తులసి చెట్టు వద్ద వివిధ దేవతా వృక్షాల వద్ద కార్తీకదీపం వెలిగించి మొక్కలు చెల్లించారు.కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన ప్రధాన అంశం.ఎవరైతే ఆలయాల్లో లేదా పవిత్ర స్థలాల్లో దీపాలను దానం చేస్తారో వారికి కోటి జన్మల పుణ్యం లభిస్తుందిని, ఈ దీపం మన లోని అంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని తద్వారా మోక్ష ప్రాప్తికి దారి చూపుతుందని హిందువుల విశ్వాసం.ఈ సందర్భంగా భక్తులు దేవాలయంలో దీప దానాలను అందించారు.



## ఉసిరి చెట్టు కింద వనభోజనాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 3 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని షిరిడి సాయిబాబా గుడిలో సామూహిక సత్యనారాయణ వ్రతం, వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని సెంటినరీ కాలనీలో ని శ్రీ కోదండ రామాలయం శ్రీ శిరిడి సాయి బాబా ఆలయ పరిధిలోని ఉసిరి వనంలో గోవర్ధనగిరి శ్యామ్ సుందరచార్యులు ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం మరియు సామూహిక భోజన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో వ్రత పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, కార్తిక మాసంలో వనభోజనాలు ఆచరించడం పౌరాణికంగా ఎంతో పుణ్యప్రదమని, ఉసిరి వనంలో భోజనం చేయడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతత, ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భక్తుల మధ్య ఐక్యత, సామూహికత, సహకార భావం పెంపొందించడమే కాకుండా సంప్రదాయ సంస్కృతుల పరిరక్షణకు దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు.నిర్వాహకులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు, ఆలయ సిబ్బందికి మరియు స్వచ్ఛంద సేవకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వనమా రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మరీ కమిటీ సభ్యులు ముస్తల శ్రీనివాస్,సత్యనారాయణ గౌడ్,శ్రీధర్, తులసిరాం గౌడ్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసాన వేవేల దీపాల..
## వెలుగంత శివలీల కాగా..

**-హుజూరాబాద్‌లో కార్తీక పౌర్ణమి సందడి**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజూరాబాద్)**

హుజురాబాద్ కార్తీక పౌర్ణమి తో వెలిగిపోయింది. కార్తీక పౌర్ణమి సందర్బంగా దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. హుజురాబాద్ పట్టణంలోని శివాలయంలో పాటు బోర్నపల్లి శివాలయంలో వేకువ జామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి ప్రత్యేక పూజలు చేసారు. రుద్రనమక చమక పంచసూక్త పతనంతో... అభిషేకాలు జరిగాయి. మహిళలు కార్తీక దీపాలను తమ ఇళ్లముందు, దేవాలయాల్లో వెలిగించారు. దీపదానాలు చేసారు. పలు ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. ఉసిరిచెట్ల వద్ద ప్రత్యేక పూజలు భక్తులు చేసారు. తులసి కల్యాణాలు నిర్వహించారు. ఏ దేవాలయంలో చూసినా ఉదయం, సాయంత్రం భక్తుల సందడి కనిపించింది. బోర్నపల్లి శివాలయంలో పందిళ్ళ భాస్కర్ శర్మ, హుజురాబాద్ శివాలయంలో కాత్రపల్లి విశ్వనాధ శర్మ, ప్రతాపవాడ శివాలయంలో అవధానులు భాస్కర్ శర్మల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. అలాగే రామాయలం, కృష్ణాలయంలో శ్రీధరాచార్యులు, లలిత్ ఆచార్యుల ఆధ్వర్యంలో పూజలు, అర్చనలు జరిగాయి. సింగాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రఘునాధాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అలాగే కొంతమంది తమ ఇళ్లలో కేదారీశ్వర వ్రతాలు జరుపుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలోనూ.. భక్తుల సందడి కార్తీక పూర్ణమి సందర్బంగా కనిపించింది.

# మహిళలను వేధిస్తే సహించేది లేదు

**-మహిళ రక్షణ కై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 5 :** మహిళలను ఎవరైనా వేధిస్తే సహించేది లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ హెచ్చరించారు.మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్ , కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూఆర్ కోడ్,వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు,బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కులి కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.అక్టోబర్ - 2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ కార్యకలాపాల వివరాలు.

**షీ టీమ్‌కు అందిన మొత్తం ఫిర్యాదులు - 69**

వీటిలో 12 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు (పెద్దపల్లి జిల్లా & మంచిర్యాల జిల్లా) అందాయి.57 కేసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన (ఫిర్యాదులు - 12, రెడ్ హ్యాండెడ్ - 57).ఈ 12 ఫిర్యాదులలో నమోదు చేసినవి - 04.చిన్న కేసులు - 03.కౌన్సిలింగ్ ఇచ్చినవి - 01.కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించి విడిచిపెట్టినవి - 02, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి పంపినవి - 01, విచారణలో ఉన్నవి - 01.షీ టీమ్స్ పెద్దపల్లి & మంచిర్యాల జోన్ లలో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మొత్తం 60 మంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, వారిపై పెట్టి కేసులు నమోదు చేసి, కౌన్సిలింగ్ ఇవ్వడం, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించడం జరిగింది.

# ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

**-ఘనంగా వజ్రోత్సవ వేడుకలు**




**చురకలు ప్రతినిధి,హైదరాబాద్, నవంబర్ 05 :** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని పలువురు వక్తలు అన్నారు.ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు.ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వజ్రోత్సవ వేడుకలు జరిపారు.ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిర్రా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ తది తరులు పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ...ఐఎఫ్ డబ్ల్యూజే దేశం లోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్‌గా ఏర్పడిందని అన్నారు.దేశ వ్యాపితంగా 30వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నదని,ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం,జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు.అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ నాయకులు పాండురంగారావు,బొల్లం శ్రీనివాస్, నాగవాణి, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కార్తీక శోభ



**చురకలు ప్రతినిధి,జగిత్యాల నవంబర్ 5 :** జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు శ్రీ మార్కండేయ దేవాలయం,గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం,బ్రాహ్మణ విధి హరిహర ఆలయం, విశ్వేశ్వరాలయం, శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయలలో కార్తీక పౌర్ణమి చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష సంఖ్యలో బుధవారం ఉదయాత్ పూర్వం నుంచే భక్తులు,మహిళలు కుటుంబ సమేతంగా ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకొని మహాదేవునికి బిల్వపత్రాలు సమర్పించి, కార్తీక మాసం సందర్భంగా బ్రాహ్మణోత్త ములకు దీప దానాలు,కూసుమాండ ధానాలు, సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు ఆలయ సత్సంగ్ సభ్యులచే స్వామివార్ల నామస్మరణతో భజనలతో ఆలయమంతా స్వామి అమ్మవారి నామస్మరణతో ఆలయ మంతా మార్మో గాయి.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందేసి ఆశీర్వాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో.ఎస్. సురేందర్, చైర్మన్ బాసెట్టి లవకుమార్, ఫౌండర్స్ గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్, మరియు వారి సహోదరులు, మరియు మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, అర్చకులు రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, శశాంక శర్మ,, భార్గవ శర్మ, ఆలయ సత్సంగ్ సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు, అధిక సంఖ్యలో మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

# యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో బుధ వారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక్కడి యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించు కుంది. భారతావని లోనే అరుదుగా, అపు రూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమవుతున్నది. ఇటీవల సంభవి స్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్టకాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధ వారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతావని లోనే అపురూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో కార్తీక మాస అంతర్గత భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం, యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాది కాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు ,సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , ప్రదీప్ కుమార్ , అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్ సిబ్బంది, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

